# టిబి మందులు పంపిణీ

**– మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు**

రాజోలి, ఆగష్టు 26(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి నిర్ధారణ అయిన టిబి రోగులకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు టిబి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిబి రోగులు టిబి వచ్చినంత మాత్రాన భయపడవలసిన అవసరం లేదని అన్నారు. క్రమం తప్పకుండా 6నెలల వరకు మందులు వాడితే సరిపోతుంది అని ఆయన అన్నారు.

మందులతో పాటు పౌష్టిక ఆహారం తీసుకోవాలని, అప్పుడే వారు త్వరగా కోలుకొని ఆరోగ్యంగా క్షేమంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్ వైజర్ జయప్రకాష్, గురుబసయ్య, రంజిత్



కుమార్, ఏఎన్ఎం కిష్టమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగ దివంగత నేత చిట్టెం నర్సిరెడ్డి జయంతి వేడుకలు





మక్తల్, ఆగష్టు 26(తీన్మార్ న్యూస్): నియోజకవర్గ వ్యాప్తంగా దివంగత నేత చిట్టెం నర్సిరెడ్డి జయంతి వేడుకలను శనివారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఘనంగా నిర్వహించారు.

నియోజకవర్గం లోని కృష్ణ మండలం, గుడేబాల్లుర్ గ్రామపంచాయతీ టైరోడ్ దగ్గర తండ్రిగారైన చిట్టెం నర్సిరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గా అభివృద్ధికి చేసిన పలుసేవ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ చిట్టెం నర్సిరెడ్డి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహ గౌడ్, రాజేష్ గౌడ్, అనుగొండ గ్రామ మాజీ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# స్నేహానికన్న మిన్న లోకాన లేదురా... అని చాటిన తోటి విద్యార్థులు

తుర్కపల్లి, ఆగష్టు 26(తీన్మార్ న్యూస్): అనారోగ్యంతో మృతి చెందిన మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచి స్నేహ బంధాన్ని చాటుకున్నారు. తుర్కపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003-2004 పదో తరగతి బ్యాచ్ కి చెందిన సొనైల నరేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులను గుర్తించి చిన్ననాటి నుంచి అతనితో పాటు కలిసి చదువుకొని 2004 లో తుర్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసిన చేసిన మిత్రుల బృందం ఆదుకున్నారు. మిత్రులు బ్రహ్మచారి, కనకరాజు, కలిల్, అమరేందర్, పాండు, కైలాసం, సత్యనారాయణ, మధుసూధన్, రమేష్, రాములు, లక్ష్మణ్, పాండు, అనిల్, రాంరెడ్డి, జగదీష్, సురేష్, ఉమేష్, భాస్కర్,



నవీన్, శనివారం మిత్రుని కుటుంబ సభ్యులను కలిసి రూ. 10వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భవిష్యత్తులోనూ తమ మిత్రుని కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**– ఉప సర్పంచ్ బూత్కూర్ నరసింహారెడ్డి**






రాజాపేట, ఆగస్టు 26(తీన్మార్ న్యూస్): ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి అని కుర్రారం ఉప సర్పంచ్ బూత్కూర్ నరసింహారెడ్డి అన్నారు. కోటి వృక్షార్జన, స్వాతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలనుసారం శనివారం మండలంలోని పలు గ్రామాల్లో కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మండలంలోని కుర్రారం గ్రామ ఉప సర్పంచ్ బూత్కూరు నరసింహారెడ్డి గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారం లో భాగంగా చేపట్టిన కోటి వృక్షార్జన కార్యక్రమం అద్భుతమైనది అని ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారు అని హరితహారం వల్లే వాతావరణ సమతుల్యం ఏర్పడింది ఇదంతా సీఎం కేసీఆర్ వల్లే సాధ్యం అయిందని కొనియాడారు.

హరితహారం కార్యక్రమం వల్ల రాష్ట్రంలో పచ్చదనం పెరిగిందని వారు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై మొక్కలు నాటి కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని అన్నారు మొక్కలు పెంచడం ద్వారా మంచి ఆక్సిజన్ లభిస్తుంది వర్షాలు ఎప్పటికప్పుడు పుష్కలంగా కురుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేష్, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ఆలేరు, ఆగస్టు 26(తీన్మార్ న్యూస్): మండలంలోని కొలనుపాక గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన చెరుకూరి ఐలయ్య కుటుంబ సభ్యులను కొలనుపాక గ్రామ శాఖ ఆధ్వర్యంలో పరామర్శించి టిపిసిసి ప్రధాన కార్యదర్శి -ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్లా అయిలయ్య సహకారంతో 50 కిలోల బియ్యం అందజేశారు.

ఈ కార్యక్రమంలో కొలనుపాక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టం విజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చాడ రాజు, మైనార్టీ అధ్యక్షులు ఎండి ఇమ్రాన్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వల్లపు పరుశరాములు, 8వ వార్డు సభ్యులు గడ్ల మఠం రాజశేఖర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండపల్లి మహేష్, సీనియర్ నాయకులు, ఆకుల సోములు, సొంటేం రాములు, చిరబోయిన రమేష్, యాట ఉపేందర్, కాటంరాజు, గుండెల కనకయ్య, కర్రే సునీల్, వల్లపు వెంకటేష్, గుండెల



రవి, చిరబోయిన మధు, ఓర్సు సాయి, పంగా రాజు, బోయిని సమ్మయ్య, తలారి వెంకటేష్, చిలుకూరి సురేష్ అబ్బా సాని బాలరాజు, బర్ల బాలరాజు, వడ్ల నరసింహులు, కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి...పర్యావరణాన్ని కాపాడండి

**– ఎంపీపీ భానోత్ శ్రీనివాస్ నాయక్**





కూసుమంచి, ఆగస్ట్ 26(తీన్మార్ న్యూస్): మొక్కలను పెంచి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎంపీపీ భానోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఒక రోజు ఒక కోటి మొక్కలు నాటే కార్యక్రమం మల్లాయిగూడెం శివారు గ్రామమైన ఎన్ఎస్పి కాలువ కట్టపై 1000 మొక్కలను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నాయకన్ గూడెం వెంచర్ లో 1300 మొక్కల కమ్యూనిటీ ప్లాంటేషన్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పద్మ, ఎంపిడిఓ రామదేవి, ఏపీఓ అప్పారావు, టిఎ నరేష్, గ్రామ పంచాయితీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ధాన్యం అమ్మి గ్రేడింగ్ లో నష్ట పోయిన రైతులు

**– న్యాయ సేవా సంస్థను సంప్రదించిన రైతులు**

**– రైతులకి న్యాయం చేసిన సంస్థ**

భువనగిరి జిల్లా ప్రతినిధి, ఆగష్టు 26(తీన్మార్ న్యూస్): గత ఖరీఫ్ సీజన్లో ధాన్యం అమ్మిన రైతులు, ధాన్యం అమ్మకాల్లో తరుగు మరియు గ్రేడింగులో నష్ట పోయామని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలోని అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ లో దరఖాస్తు చేసుకోగా, శనివారం ఆగష్టు 26న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాధిత రైతులు నష్ట పరిహారం పొందేలా ప్రి లిటిగేషన్ ద్వారా రైతుల పిర్యాదులు పరిష్కరించబడ్డాయి. వివరాల్లోకి వెళితే భువనగిరి, ఆలేరు (రాజపేట), రామన్నపేట కోర్టు పరిధిలోని రైతు వేదిక లలో యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో "అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్" లు పనిచేస్తున్నాయి. భువనగిరి, రాజపేట రైతు వేదిక లోని పారా లీగల్ వాలంటీర్లకు 16-06-2023 రోజున కొందరు రైతులు ధాన్యం అమ్మకాలలో తరుగు విషయం లో నష్టపోయినట్టు ఫిర్యాదు చేసారు.

భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.మురళీ మోహన్ రైతుల దరఖాస్తులను పరిశీలించి, సంబంధిత అధికారులైన జిల్లా సివిల్ సప్లై అధికారి, ఆయా మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, రైస్ మిల్లర్లు, ఐకేపీ, మరియు పి.ఏ.సి.ఎస్ అధికారులతో పలుదఫాలుగా కౌన్సిలింగ్ నిర్వహించి, రైతులకు జరిగిన నష్టంపై పరిహారం ఇప్పించేలా ఇరుపక్షాలను ఒప్పించి పరిష్కరించారు. న్యాయ సేవాధికార సంస్థ చొరవతో రైతులకు నష్టపరిహారం చెల్లించడానికి స్వతంత్రంగా ముందుకు వచ్చిన మిల్లర్లను న్యాయమూర్తి అభినందించారు. రైతులు కష్టపడి పంటలు పండిస్తున్నారని, దేశానికి వెన్నెముక అయిన రైతు సంతోషంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు,




ఎరువులు అందించడంతో పాటు రైతులు పండించిన పంటను అమ్ముకునే విషయంలో అన్యాయం జరగకుండా న్యాయ సేవాధికర సంస్థ అండగా ఉంటుందని, పంటను సకాలంలో కొనడం, ధాన్యం డబ్బులు సకాలంలో ఇవ్వడం లాంటి సౌకర్యాలు కల్పించాలని ఆయన అన్నారు. భవిష్యత్తులో మిల్లర్లకు రైతులకు మధ్య సమన్వయం తో ముందుకు వెళ్లేలా అధికారులు చొరవ చూపాలని తెలిపారు. తమ సమస్యకు సానుకూల పరిష్కారం చూపించిన న్యాయ సేవధికార సంస్థ కు రైతులు ధన్యవాదాలు తెలియజేశారు. సమస్య పరిష్కార దిశగా చొరవ చూపిన జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ మమత, వ్యవసాయ విస్తరణ అధికారులు అనిల్, నారాయణ, వెంకన్న, పారా లీగల్ వాలంటీర్ కొడారి వెంకటేష్, బి.రాంబాయి, కే.శ్రీశైలం, కే.మల్లేశం లను న్యాయమూర్తి అభినందించారు.

# శ్రీ మత్యసాద్ దేవాలయ పూజారి ఇస్లావత్ పిలుకు బావోజీ మృతి బాధకరం

**– దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్**



దేవరకొండ, ఆగస్టు 26(తీన్మార్ న్యూస్): దేవరకొండ మండలం, దుబ్బ తండ గ్రామపంచాయతీలో శ్రీ మాతృసాద్ దేవాలయ పూజారి ఇస్లావత్ పిలుకు బావోజీ మృతి బాధాకరం అని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం దేవరకొండ మండలం దుబ్బ తండాలో పిలుకు బావోజి మృతి దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ పిలుకు బావోజి మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. పిలుకు బావోజి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఆయన వెంట జడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్, జడ్పీటీసీ కేతవత్ బాలు, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు నేనావత్ శ్రీను, ఇస్లావత్ లక్ష్మణ్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

కూసుమంచి, ఆగస్టు 26(తీన్మార్ న్యూస్): కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ లో ఇఫ్ట్ ఆధ్వరంలో హమాలీ కార్మికులు పోస్టల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హమాలి సంఘం రాష్ట్ర నాయకులు గోపే రవి, ఖమ్మం జిల్లా నాయకులు కాంపాటి మధు కార్మికుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ దేశభక్తి పేరుతో సంపదను లూటీ చేస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలను నిరసనగా, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం అమ్మకానికి పెట్టడంను ఆపాలని, కార్మికులకు సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 29న జరిగే చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాను విజయవంతం చేయాలని ఐఎఫ్టియు పిలుపునిచ్చారు. మహాధర్నా కు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ మోడీ ప్రభుత్వం, జాతీయత, దేశభక్తి అని చెపుతూనే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ, అమ్మకానికి పెడుతుందని,దేశ సంపదను బడా కార్పోరేట్ సంస్థలు లూటీ చేయడానికి గేట్లు బార్లా తెరిచిందని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, స్కీమ్ వర్కర్ లను పర్మినెంట్ చేయకుండా, హమాలీ కార్మికులకు సాక్ష్యం అబోర్డు లేకుండా( జిపి) గ్రామ పంచాయితీ, కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా ఆశ కార్యకర్తలకు ఉద్యోగ భద్రత లేకుండా బిఓసి కార్మికుల సెస్ ని ఏరె వైపు మళ్లించటం కార్మికుల శ్రమ దోపిడీకి గురి చేస్తుందని అన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి కార్మిక వర్గాన్ని నయా వంచనకు గురిచేస్తుందని, ఈ విధానాలకు నిరసనగా, రాష్ట్ర కేసిఆర్ ప్రభుత్వం ఐదు ఇండ్రస్ట్రియల్ ఎంప్లాయిస్ షెడ్యూల్స్ జీఓ గెజిట్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్టియు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు, ఆగస్టు




29 న,హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నాను నిర్వహిస్తున్నామని తెలిపారు. ధర్నాలో అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

గడిచిన తొమ్మిది సంవత్సరాల మోడీ, కేసీఆర్ పాలన మొత్తం ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలనే కొనసాగించిందని, స్వదేశీ విధానాన్ని అమలు చేస్తామని చెప్పిన మోడీ, విదేశీ విధానాన్ని వేగవంతం చేసిందని అన్నారు. రైతుల సబ్సిడీలు రద్దుచేసిందని, ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు కల్తీ, ఎన్నడూ లేని విధంగా పెట్రోల్, డీజిల్ గ్యాస్, సిలిండర్ ధరలను విపరీతంగా పెంచిందని, సామాన్యులు, మధ్యతరగతి, పేదలు, కష్టజీవులు, కార్మికులు పెద్ద ఎత్తున ఆర్థిక భారాలకు గురయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు కనకం గోపాల్, కొండ నాగేశ్వరరావు, నల్లగాటి రమేష్, గోపి సత్యం, సేవ వెంకటేశ్వరరావు, నరేష్, లింగ గోపి నాగేశ్వరరావు, మంద పవన్, చెరుకుపల్లి ఉపేందర్, కందుకూరి నాగన్న, గోపె అనిల్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి జయంతి వేడుకలు

నారాయణ్ పేట జిల్లా, ప్రతినిధి ఆగష్టు 26(తీన్మార్ న్యూస్): నారాయణ్ పేట జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే దివంగత నేత, చిట్టెం నర్సిరెడ్డి జయంతి వేడుకలను నర్సిరెడ్డి చౌరస్తాలో విగ్రహం దగ్గర నారాయణ్ పేట మున్సిపల్ చైర్మన్ గందే అనసూయ, చంద్రకాంత్, తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అలాగే మక్తల్ నియోజక వర్గంలోని మాగ నూర్ మండలం లో వర్కూర్ గ్రామంలో గ్రామ యువనేత రఘు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి, అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా



విద్యార్థులకు నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్స్ అందజేశారు.

# పాముకాటుకు గురైన జర్నలిస్టు

**– పరామర్శించి రూ.25000/- ఆర్థిక సహాయం అందజేసిన చిరుమర్తి లింగయ్య**

రామన్నపేట, ఆగష్టు 26(తీన్మార్ న్యూస్): మండలంలోని నిదనాపల్లి గ్రామానికి చెందిన కొండ మల్లేశం గౌడ్ సుదినం దినపత్రిక రిపోర్టర్ ప్రమాదవశత్తు పాముకాటుకు గురయ్యారు. విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సాహృదయంతో స్పందిస్తూ వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ ఆర్థిక సహాయంగా 25 వేల రూపాయలు చేసి మానవత్వం చాటుకున్నారు. వీరి వెంట టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, పట్టణ కార్యదర్శి పోతురాజు సాయికుమార్, కో ష్షన్ అమీర్, టిఆర్ఎస్ మండల నాయకులు




బందెల రాములు, బద్దుల రమేష్, రాయిని రమేష్, జడ సంతోష్ కుమార్, బొడ్డు అల్లయ, హిన్నయత్ బెగ్, రామన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లవణ ఉపేందర్, లవణం రాము, తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## వాగ్బాణాలే - జవాబు లేదు

ప్రధానమంత్రి నరేంద్రమోడీ సంభాషణా చతురు డు. పదప్రయోగాలతో,వాగ్బాణాలతో ప్రతిపక్షాలను నోరెత్తనీయకుండా చేస్తున్నారు. ఎక్కడ ఏ పదం ఉప యోగించాలో, ఏ ఉపమానాన్ని వాడాలో ఆయనకు బాగా తెలుసు. ఇందుకు ఎన్నో ఉదాహరణలు. తాజాగా, అదానీ వ్యవహారంలో ప్రతిపక్షాల విమర్శలను తిప్పి కొట్టేందుకు ఆయన ప్రతిపక్షాలు విసిరే బురదలోనూ కమలం వికసిస్తుందంటూ సెటైర్ వేశారు. ఇది వినడానికి ఎంతో సొంపుగా ఉంది. లాజికల్‌గా ఉంది. నైతికంగా మాత్రం నిలబడదు. తన ప్రభుత్వంపై వచ్చిన ఆరోపణ లకు సూటిగా సమాధానం చెప్పకుం డా యూపీఏ కాలం నాటి కుంభకోణాలను ఏకరవు పెట్టి ప్రతిపక్షాల నోళ్ళు మూయించేందుకు ప్రయత్నించారన్న అభిప్రాయం అందరి లోనూ వ్యక్తం అవుతోంది. యూపీఏ పాలనలో స్పెక్ట్రమ్, బొగ్గు కుంభకోణాలపై ఆరోపణలు, ప్రత్యారోప ణలతో పార్లమెంటు రోజుల తరబడి వాయిదా పడింది. ఇప్పుడు అదానీ వ్యవహారం పార్లమెంటును రోజుల తరబడి కుదిపేస్తోంది. ప్రధాని ప్రస్తావించిన యూపీఏ కాలం నాటి కుంభకోణాలపై విదేశీ సంస్థల నుంచి మాట పడలేదు. అదానీ నడిపిన వ్యవహారాన్ని గురించి అమె రికాకి చెందిన పరిశోధనా సంస్థ హిండెన్‌బర్గ్ వ్యాఖ్యాని స్తూ జాతీయవాదం ముసుగులో కోట్లాది విలువైన షేర్ల ను మసిపూసి మారేడు కాయ చేశారంటూ వ్యాఖ్యానిం చింది. యూపీఏ హయాంలో వెలుగు చూసిన కుంభ కోణాల సందర్భంగా ఏ విదేశీ సంస్థా ఈ మాదిరి వ్యాఖ్య చేయలేదు. స్పెక్ట్రమ్ కుంభకోణంలో యూపీఏ ప్రధాన భాగస్వామ్య పక్షానికి చెందిన డిఎంకె నాయకుడు రాజా నూ, ఆనాటి డిఎంకె అధ్యక్షుడు కరుణానిధి కుమార్తె, పార్లమెంటు సభ్యురాలు కనిమొళిని జైలులో పెట్టారు. యూపీఏ హయాం నాటి కుంభకోణాలు కేవలం జాతీ య స్థాయిలోనే ప్రభుత్వం ప్రతిష్టను మంటగలపగా, ఇప్పటి అదానీ వ్యవహారం అంతర్జాతీయ స్థాయిలో ప్రభుత్వప్రతిష్టను మసకబార్చింది. దీనిని గురించి ప్రతి పక్షాలు ప్రస్తావించినప్పుడు ప్రధానమంత్రి కనీసం మాట మాత్రంగానైనా సమాధానం చెప్పలేదు. కాంగ్రెస్ హయాంలో జరిగిన కుంభకోణాల గురించి ఆయన ఇదే సభలో ఇదే స్థానంలోఉండి ఎన్నిసార్లు ఎండగట్టారో నిరంతర వార్తా స్రవంతులను వీక్షిస్తున్న వారికి తెలుసు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రసంగానికి కృతజ్ఞతలు తెలియజేసే అవకాశాన్నీ,సమయాన్నీ ఆయన తన ప్రభుత్వం చేసిన మంచి పనులకు, ప్రతిపక్షాలపై విమర్శలకే ఎక్కువ వినియోగించారు. రాజ్యాంగంలోని 356వఅధికరణాన్ని విని యోగించి రాష్ట్ర ప్రభుత్వాలను కాంగ్రెస్ ప్రభుత్వం పడగొట్టిందంటూ మోడీ వెల్లడించి న గణాంకాల వివరాలను ఎవరూ కాదనడం లేదు. అయితే, 8 రాష్ట్రాల్లో బీజేపీయేతర ప్రభుత్వాలను ఫిరా యింపుల ద్వారా పడగొట్టింది తమ ప్రభుత్వ హయాం లోనేనన్న సంగతిని విస్మరించారు. అవినీతి విషయం లో తమ ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తోందం టూ మోడీ చెప్పుకొచ్చారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అవినీతి గురించి మీడియాలో రోజూ కథనాలు వస్తున్నా యి. కర్నాటకలో సాక్షాత్తూ మంత్రులే పనుల్లో కమిషన్ డిమాండ్ చేయడం వల్ల ఇద్దరు కాంట్రాక్టర్లు ఆత్మహత్య లు చేసుకున్న ఘటనలకు ప్రధాని ఏంసమాధానం చెబు తారు. అసోంలో, త్రిపురలో అవినీతి ఆరోపణల కారణంగానే ముఖ్యమంత్రులను మార్చాల్సి వచ్చింది. అంత మాత్రాన కాంగ్రెస్ అవినీతినీ,యూపీఏ భాగస్వామ్య పక్షాల అవినీతినీ ఎవరూ సమర్థించరు. కానీ, అవినీతి విషయంలో కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని ప్రజ లు బాహాటంగా చెప్పుకుంటున్నారు. కరోనా నిరోధక వ్యాక్సిన్ల తయారీ, పంపిణీ గురించి ప్రధానమంత్రి పదే పదే చెబుతున్నారు. రెండు వ్యాక్సిన్ల తయారీ యూనిట్ల కు యూపీఏ హయాం లోనే బీజాలు పడ్డాయి. విదేశాలకు వ్యాక్సిన్లు సరఫరా చేయడంలో మోడీ చొరవ చూపడం వల్లనే ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం భారత్‌ని ప్రశంసిం చింది పొరుగుదేశాలు, మిత్ర దేశాలు కష్టాల్లో ఉన్నప్పు డు ఆదుకోవడం అనేది యూపీఏ హయాంలోనూ జరిగింది. అలాంటివి ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా క్రమానుగతంగా జరిగిపోతూ ఉంటాయి. కుంభకోణాల పై సంయుక్త పార్లమెంటరీ కమిటీ దర్యాప్తు కాంగ్రెస్ హయాంలో జరిగింది. బోఫోర్స్ కుంభకోణంపై ఆనాటి కేంద్ర మంత్రి శంకరానంద నేతృత్వంలో జేపీసీని ఏర్పా టు చేయడం జరిగింది. అదానీ వ్యవహారంపై జేపీసీని ఏర్పాటు చేయమన్న ప్రతిపక్షాల డిమాండ్‌ని ఆమోదిం చేందుకు మోడీ ప్రభుత్వం ఎందుకు వెనకాడుతోంది. వాదనా పూర్వకంగా తీసుకుంటే ఇలాంటివి ఎ న్నో ఉన్నా యి. ప్రతిపక్షాల డిమాండ్లకు స్పందించడం ప్రభుత్వం ధర్మం. అందుకు విరుద్ధంగా ఏవేవో చెప్పుకుంటూ పోవ డం తప్పించుకోచూడటమే. ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలకు ప్రధానమంత్రి సూటిగా సమాధానాలు చెప్ప లేదు. ఎదురుదాడితోనే తన ప్రసంగాన్ని ముగించారు. అందుకే, హిందూసేన దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేయడం ఆశ్చర్యాన్ని కలిగించలేదు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇరవై ఏళ్ళ క్రితం గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చోటు చేసుకున్న ఘటనలపై బీబీసీ డాక్యుమెంటరీని రూపొం దించింది. అది హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందంటూ ఫిర్యాదులు రావడంతో ఆ డాక్యు మెంటరీ ప్రదర్శనను కేంద్రం నిషేధించింది. దానిపై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసు ఇచ్చింది. అది వేరే విష యం. ఒక ప్రత్యేక కార్యక్రమంపై నిషేధం విధించాలని కోరడం వేరు, అసలు ఆ సంస్థ ప్రసారాలనే నిషేధించాల ని కోరడం వేరు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 26(తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిది అని ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు.
రాయిపోల్ గ్రామానికి చెందిన మొర్రి మల్లేష్ ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందతూ ఆర్థిక సాయం కొరకు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ని సంప్రదించగా ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ. 2,50,000/- రూపాయల ఎల్ఓసి ని ఎమ్మెల్యే మల్లేష్ కుమారునికి అందజేశారు.

# నకిరేకల్ అసెంబ్లీ స్థానం ఎవరిది..?

- నిదా... నాదా....? అనే స్థాయిలో ఉత్కంఠ పోటీలో నాయకులు
- ఎవరు గెలిచినా వేరేవైపు చూసే అవకాశం ఉన్నదా....?
- కాంగ్రెస్ లోకి వేముల వస్తే పాత క్యాడర్ సహకరిస్తుందా.....?
- ఈ పోటా పోటీల మధ్య లాభపడేది ఎవరు....?
- ఉత్కంఠ పోరులో ఎవరో ఒకరికి లాభమే అంటున్న రాజకీయ నిపుణులు















నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 26(తీన్మార్ న్యూస్): అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఈ సారి నకిరేకల్ అసెంబ్లీ స్థానం ఎవరిది...అనే ఉత్కంఠ లో ఉన్నది....ప్రస్తుతం నకిరేకల్ ఎమ్మెల్యే గా ఉన్న చిరుమర్తి లింగయ్య కి బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ టికెట్ అధిష్టానం ప్రకటించడంతో ఒక అనిశ్చితికి తెరపడింది. ఇన్నాళ్లు టికెట్ తనకే అంటూ చెప్పుకుంటూ వచ్చిన మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం చివరకి తన దారి తాను వెతుక్కునే పనిలో నిమగ్నమయ్యారు. తదనుగుణంగా మొన్న జరిగిన అనుచరుల ఆత్మీయ సమ్మేళనంలో బిఆర్ఎస్ ను వీడుతున్నట్లు ప్రకటించారు. అయితే ఏ పార్టీలోకి వెళ్తారనే సంధిగ్ధం ఉన్నప్పటికీ, ఖచ్చితంగా కాంగ్రెస్ లోనే చేరతారనే ఊహాగానాలు జోరందుకున్నాయి. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అండదండలతో రెండుసార్లు గెలిచిన లింగయ్య, బిఆర్ఎస్ లో చేరిపోవడంతో ఖాళీ అయిన అభ్యర్థి స్థానాన్ని గత నాలుగు సంవత్సరాలుగా కింది స్థాయి వరకు దైద రవీందర్ భర్తీ చేసే ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి, సొంత ఖర్చులు పెట్టి మరీ గెలిపించుకున్న చిరుమర్తి పార్టీ ఫిరాయించడంతో నిరాశలో ఉన్న పార్టీ శ్రేణులను దైద రవీందర్ కోమటిరెడ్డి సోదరుల అండతో కాపాడుకుంటూ వచ్చారు. అదే విధంగా అక్కడక్కడ కొండేటి మల్లయ్య సైతం కార్యకర్తలను చేరదీశారు. రెండు నెలలుగా సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య కుమారుడు వేదాసు శ్రీధర్ మరో అభ్యర్థిగా తెరపైకి వచ్చారు. అయితే వీరంతా వీరేశం రాకను స్వాగతిస్తారా? ఒక వేల పార్టీ స్వాగతించినా అయన గెలుపుకు సహకరిస్తారా? వేచి చూడాలి! ,
ముఖ్యంగా వీరేశం తన హయాంలో నియోజకవర్గంలో ప్రత్యర్థులతో పాటు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తో కొంతమేర విభేదాలు, వివాదాలు ఉన్నట్టు గుసగుసలాడుకుంటున్నారు. అదే నేడు ఆయనకు కాంగ్రెస్ పార్టీలో టికెట్ అవకాశాలను దెబ్బ తీసేవిధంగా ఉన్నాయని వినికిడి వినిపిస్తుంది. ముఖ్యంగా వీరేశం పట్ల కోమటిరెడ్డి తీవ్ర వ్యతిరేకతతో ఉన్నట్లుగా తెలుస్తుంది. అదలా ఉన్నా అధిష్టానాన్ని ఒప్పించి పార్టీ అధిష్టానం నుండి టికెట్ తెచ్చుకున్నా, జిల్లాలో పట్టున్న లీడర్ కోమటిరెడ్డిని కాదని గెలవగలడా....? అనే చర్చలు జరుగుతున్నాయి. ఒకవేళ అనుకూలంచి ఎమ్మెల్యేగా గెలిచినా కాంగ్రెస్ లోనే ఉంటాడా..లేదా....? అనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. పైగా ఆ సీటు బిఆర్ఎస్ కి చెందుతుందేమో అనే అనుమానాలు కొన్ని చోట్ల చర్చలు జరుగుతున్నాయి. ఎందుకంటే! కాంగ్రెస్ లో గెలిచిన లింగయ్య ఒకప్పుడు కోమటిరెడ్డి బ్రదర్స్ కీలక అనుచరుడు, అలాంటి వ్యక్తే పార్టీ ఫిరాయించారు.
సాక్షాత్తు తనకోసం నానా కష్టాలు పడి గెలిపించుకున్న కార్యకర్తలను, 20 సంవత్సరాల పార్టీ బంధాన్ని సైతం వదిలేసి కొద్దిమంది నాయకులతో అధికార పార్టీలో చేరి ఆర్థికంగా, రాజకీయంగా లబ్ధిపొందారు. మరి ఒక వేళ బిఆర్ఎస్ అభ్యర్థి గా లింగయ్య ఓడిపోయి కాంగ్రెస్ అభ్యర్థి వీరేశం గెలిచినప్పటికి మళ్ళీ 2018 నాటి సీన్ రిపీట్ అయ్యే అవకాశాలు ఉంటాయేమో అనే అనుమానాలు ఉన్నాయి. ఎందుకంటే వీరేశం కేవలం టికెట్ ఇవ్వలేదన్న కారణంతో మాత్రమే పార్టీని వీడారు.
గత నాలుగేళ్ల నుండి పార్టీలో ప్రాధాన్యత ఇవ్వకున్నా తన క్యాడర్ ను కాపాడుకుంటూ వస్తున్నారు. అలా ప్రజల్లో ఉండటంతో తన క్యాడర్ కి, కాంగ్రెస్ పార్టీ నుండి మద్దతు ఇస్తే గెలుపు మాత్రం ఖాయం.కానీ గెలిచే అభ్యర్థి ఏ పార్టీ వారైనా అది కేసిఆర్ ఖాతాలోకే వెళ్తుందని బలంగా విశ్వసిస్తున్నరు. ఒక్కటి మాత్రం స్పష్టం ఏంటంటే చిరుమర్తి లింగయ్య మరియు వేముల వీరేశం కు ప్రత్యామ్నాయంగా, సాంప్రదాయ రాజకీయానికి బదులు విద్య, వైద్య, ఉపాధి పట్ల శ్రద్ధ చూపి కేసీఆర్ ప్రభుత్వ పథకాల లోని మోసాలను, బట్టబయలు చేసే వ్యక్తి గెలిస్తే నియోజకవర్గానికి మేలని జనం భావిస్తున్నారు. అలా ఎవరైనా అభ్యర్థి ఉన్నారంటే మిగిలిన పార్టీల అభ్యర్థులకు ప్రకటిస్తే తెలుస్తుంది. అదలా ఉంటే సర్వే రిపోర్టుల ప్రకారం ఇక్కడ చతుర్ముఖ పోటీ ఖాయమనే పరిస్థితి కనిపిస్తుంది. మొదటిసారి అసెంబ్లీ ఎన్నికల్లో పరీక్షించుకోబోతున్న దైద రవీందర్, ప్రజా సమస్యల్లో ముందుంటూ, చాపకింద నీరులా కేడర్ తయారు చేసుకుంటున్న మేడి ప్రియదర్శిని లాంటివారున్నారు. వీరందరూ గట్టిగా పోటీకి రెడీ అవుతున్న గానీ మిగిలిన అన్ని పార్టీల అభ్యర్థులను ప్రకటించిన వారి ఆధారంగానే ఇక్కడి స్థానం ఎవరు దక్కించుకుంటారు అనే ఊహాగానాలకు తెర పడనుంది.

# పెబ్బేరు ఎస్ఐపై క్రిమినల్ కేసు...!?

- జగదీశ్వర్ అరాచకాలపై కోర్టులో ఏకరువు....!
- కేసు నమోదు చేయండని కొత్తకోట సీఐ కి ఆదేశాలు చేసిన కోర్టు...!
- మందడి చిరంజీవిపై దాడి కేసులో కోర్టును ఆశ్రయించిన వైనం....!
- జర్నలిస్ట్ లపై దాడి చేస్తే ఎవ్వరిన వదిలేది లేదు
- సీరియస్ గా తీసుకున్న నాజా జాతీయ అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం
- అను హెల్పింగ్ హాండ్స్ సహకారంతో కోర్టులో ప్రయివేట్ కేసు దాఖలు..!



OFFICIAL MEMO

Sub Criminal Courts sending of complaint for investigation U/sec.156(3) of Cr.P.C. and file report - Regarding.
Ref Complaint filed U/sec.200 of Cr.P.C. dt.7-8-2023 by Sri .Mandadi Chiranjeevi S/o Shivaiah, R/o H.No.6-93 , Rangapur village of Pebbair mandal.

...

With reference to the subject cited above, I am sending herewith the Original complaint filed by Sri Sri .Mandadi Chiranjeevi S/o Shivaiah, R/o H.No.6-93 , Rangapur village of Pebbair mandal.. With a direction to investigate and file the report in accordance with law.

Total containing ( 19 ) papers.

I Addl.Judl.Magistrate of First Class,
Wanaparthy.
FAC. Judl.Magistrate of First Class,
Wanaparthy.

To,
The Inspector of Police,
Kothakota..

పెబ్బేరు, ఆగస్టు 26(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, పెబ్బేరు మండలం, వనపర్తి జిల్లా స్థాయిలో పత్రికా విలేకరిగా మందడి చిరంజీవి అనే వ్యక్తి దాదాపుగా అందరికీ సుపరిచితం. ఇతనిపై ఇతను రాసే వార్తలపై వనపర్తి జిల్లాలో రాజకీయ, అధికార, ప్రజా కార్యక్రమాల్లో ఉండేటువంటి ప్రతి ఒక్కరికి తెలుసు. ఇదే క్రమంలో తాను రాసే సంచలన వార్తల్లో భాగంగా అక్రమార్కులపై తన శైలిలో తన కలంతో అనేక విషయాలను వెలుగులోకి తీసుకురావడం జరుగుతుంది. ఈ క్రమంలో అక్రమాలకు పాల్పడు కొందరు వ్యక్తులు, లంచాల రుచి మరిగిన అధికార యంత్రంతో జతకట్టి పలు తప్పుడు కేసులు పెట్టడమే కాకుండా దాడులు సైతం చేయడం జరిగింది. ఇట్టి విషయంపై ఉన్నతాధికారులు సైతం, పోలీసు ఉన్నతాధికారులు సైతం ఈ కక్ష సాధింపు చర్యలపై స్పందించి తగు చర్యలకు సైతం పూనుకున్నటువంటి పరిస్థితులు చవి చూశారు. అయినా నూతనంగా వచ్చిన ఎస్సై జగదీశ్వర్ పోలీస్ స్టేషన్ కు వచ్చిన రెండో రోజు నుంచే తన చేతివాటం చూపుతూ ముందుకు సాగుతున్న క్రమంలో అక్రమార్కులతో జతకట్టడం అలవాటైన ఈ ఎస్ఐ జగదీశ్వర్ ఎస్పీ అటాచ్మెంట్ నుంచి నేరుగా పెబ్బేరు పోలీస్ స్టేషన్ కు బాధ్యతలు స్వీకరించిన రోజే ఆయన ఘనకార్యాన్ని వెలుగులోకి తీసుకొచ్చిన జర్నలిస్ట్ మందడి చిరంజీవిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడి నాటి నుండి పలు రకాలుగా మందడి చిరంజీవిని వేధింపులకు గురి చేస్తూ వస్తున్నాడు. ఇట్టి విషయంలో నాన్ అక్రిడిటేషన్ జర్నలిస్ట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం సైతం ఎస్ఐ జగదీశ్వర్ కు జర్నలిస్టుల విషయంలో తన పంతా మార్చుకొని అందరితో సఖ్యతగా ఉండాలని, అక్రిడిటేషన్, నాన్ అక్రిడిటేషన్ జర్నలిస్టులంటూ వేరు చేయరాదని జర్నలిజానికి అక్రిడిటేషన్ అనేది క్రైటీరియా కాదని, కేవలం కొన్ని లబ్ధిలు పొందేందుకు, రాయితీలు పొందేందుకు మాత్రమే ఉపయోగించే ఒక గుర్తింపు కార్డు మాత్రమేనని బాధ్యతలు స్వీకరించిన కొన్ని రోజులకి హితవు చెప్పినప్పటికీ, తన ఒంటెద్దు పోకడలతో నాన్ అక్రిడిటేషన్ జర్నలిస్టులపై అనేక రకాలుగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ ఇసుక మాఫియాతో జతకట్టి పెబ్బేరు పట్టణంలో వందల మంది చూస్తుండగా ఇద్దరు జర్నలిస్టులపై (చిరంజీవి మరియు బుచ్చన్న లపై ) హత్యాయత్నానికి సైతం పాల్పడినటువంటి పరిస్థితులను వనపర్తి జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీల దృష్టికి సైతం తీసుకువెళ్ళారు. ఈ క్రమంలో విచారణలో ఉండగానే చిరంజీవిపై తప్పుడు కేసులు బనాయించి పోలీస్ స్టేషన్ కు 41 సీఆర్పీసీని అడ్డం పెట్టుకొని పిలిపించి నిన్ను చంపాలని ఉందంటూ, నా వెనుక అధికార పార్టీ నాయకుల హస్తం ఉందంటూ, ఇది కేవలం శాంపిల్ మాత్రమే అంటూ, పలు రకాలుగా బెదిరింపులకు పాల్పడుతూ, తన వెంట వచ్చిన జర్నలిస్టులను బయటనుంచి ఇటువంటి పిరికిపంద చర్యలకు పాల్పడిన ఎస్ఐ జగదీశ్వర్ పై అను హెల్పింగ్ హ్యాండ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నాన్ అక్రిడిటేషన్ జర్నలిస్ట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం మరియు తోటి జర్నలిస్టులు అందరి సమక్షంలో పెబ్బేరు ఎస్సై జగదీశ్వర్ మరియు రైటర్ నర్సన్ గౌడ్ లపై వనపర్తి కోర్టులో ప్రైవేట్ కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో వాదోపవాదనలు విన్న జడ్జి ఎస్ఐ మరియు రైటర్ నర్సన్ గౌడ్ లపై కేసులు నమోదు చేయాలని కొత్తకోట సీఐకి ఆదేశాలు జారీ చేశారు.



### సర్వీస్ రిమూవల్ చేసే వరకు వదిలేది లేదు

### - నాజా జాతీయ అధ్యక్షుడు డా.మురహరి బుద్ధారం

ఓ ఎస్ఐగా తన విధులు మరిచి వ్యక్తిగత కక్ష సాధింపు చర్యలకు పాల్గొంటూ ఇటువంటి చర్యలకు పాల్పడినందుకు అతన్ని సర్వీస్ రిమూవల్ చేసే వరకు వదిలేది లేదంటూ నాన్ అక్రిడిటేషన్ జర్నలిస్ట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం ఓ ప్రకటన విడుదల చేశారు. అదేవిధంగా జర్నలిస్టులపైనే కాదు సామాన్య ప్రజలపై సైతం ఇటువంటి చర్యలకు పాల్పడే ఏ అధికారి పైనైనా చర్యలు తీసుకునేందుకు అను హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ సహకారం అందించటంలో సైతం ముందుంటుందని, నిజంగా ఈ విధమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొన్న బాధితులు ఎవరైనా ఉంటే మా హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థలో సభ్యులుగా నమోదు చేసుకొని మా సలహాలు సూచనలతో పాటు పరిష్కార మార్గం మరియు సాయం పొందవచ్చునని బాధితులు ఎవరైనా ఉంటే 9985488991 నంబర్ కు ఫోన్ చేయాలని మా వంతు కృషితో మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు తెలియజేశారు.



నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి,ఆగస్టు 26(తీన్మార్ న్యూస్): నారాయణ్ పేట జిల్లా, మక్తల్ నియోజక వర్గంలోని చిట్టెం నర్సిరెడ్డి బ్యాలన్సింగ్ రిజర్వాయర్ లో ముంపునకు గురి అయిన గ్రామాలు మాగనూర్ మండలం, ఉజల్లి, మక్తల్ మండలం, సంగంబండ మరియు గార్లపల్లి. గ్రామాలకు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూ స్తున్నటువంటి నూతన ఇండ్ల పరిహారం డబ్బులు ఉజ్జల్లి కి రూ. 13.34.59.200/-, సంగంబండ కు.రూ. 11.98.91000/-, గార్లపల్లి కి.రూ. 1.19.40.400/- సుమారు రూ. 26.35.23410/- ఇరవై ఆరుకోట్ల ముప్పై ఐదులక్షల ఇరవైమూడువేల నాలుగువందల పదిరుపాయలు ప్రభుత్వాన్ని ఒప్పించి మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి కృషి తో ముదుగ్రామాల ప్రజల ఆకాంక్ష కోరికమేరకు సీఎం కెసిఆర్ ను ఒప్పించి నిన్న రాత్రి జీవో ద్వారా డబ్బులను రిలీజ్ చేయించినందుకు ఎమ్మెల్యే



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Irrigation & CAD Department – Rehabilitation & Resettlement – Sanction of an amount of Rs. 26,35,23,410/- for payment of outstanding individual benefits payable to the beneficiaries of Ujjeli, Garlapally and Sangambanda villages of Narayanpet District, affected under Sangambanda Balancing Reservoir – Orders - issued.

IRRIGATION& CAD (R&R) DEPARTMENT

G.O.Rt.No.295 Dated:24.08.2023
Read the following:-

1. From the Commissioner, R&R, Lr.No.253/328/CRR/SS/2018, dt.21.11.2022.
2. From the Commissioner, R&R, Lr.No.296/328/CRR/SS/ 2018, dt.10.01.2023

ORDER:

In view of the circumstances reported by the Commissioner, R&R in the references read above and after careful examination of the proposal, Government hereby accord sanction for an amount of Rs.26,35,23,410/- (Rupees Twenty Six crores thirty five lakhs twenty three thousand four hundred and ten only) for payment of outstanding individual benefits payable to the beneficiaries of Ujjeli, Garlapally and Sangambanda villages of Narayanpet District, affected under Sangambanda Balancing Reservoir.

2. The District Collector Narayanpet shall verify the correctness of details of eligible PDFs as per SES data and no individual benefits has been paid earlier, so as to avoid double payment.

3. The expenditure sanctioned in para (1) above shall be debited to the Head of Account Major Head 4701- Sub Major Head 03 - Minor Head 214-Group Head 25- Sub Head 49-500/501(R&R).

4. The Commissioner R&R and LA, Secunderabad/ District Collector Narayanpet, shall take necessary action accordingly.

5. This order issues with the concurrence of Finance(WP) Department vide their U.O.No.1877099/36/WP/A1/2023, Dated 24.08.2023.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

DR. RAJAT KUMAR
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

To
The Commissioner R&R and LA, Secunderabad
The District Collector, Narayanpet
Copy to
The PS to the Secretary to CM
The PS to the Spl.CS to Govt, I&CAD Dept.
The Finance (WP) Department
SF/SC.

// FORWARDED :: BY ORDER //

SECTION OFFICER

మరియు ముఖ్యమంత్రి కి ముదుగ్రామాల నాయకులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధముగా 2010 నుండి ఎదురుచూస్తున్న నేరడగం %డ% భూత్పూర్ గ్రామాల జీవో సమస్యను ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే చెప్పిన వెంబడే 15 రోజులలోపు నేరడగం భూత్పూర్ ముంపుగ్రామాలకు నోటిఫికేషన్ డి %డ% డి డి వేయమ్మని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సంగంబండ, భూత్పూర్, ప్రాజెక్టులలో ముంపునకు గురి అయిన ఐదు గ్రామాల సమస్యలు తీరుతున్నందుకు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆయా గ్రామాల ప్రజలు తమ పట్ల శ్రద్ధ తీసుకొని జీవో అమలుకు కృషి చేసిన ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి కి ధన్యవాదములు తెలియజేశారు.

# ఇబ్రహీంపట్నం లో మంత్రి తలసాని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పర్యటన

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 26(తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని శేరిగూడ సమీపంలో 2కోట్ల రూపాయలతో నిర్మించనున్న ఫిష్ మార్కెట్ ను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. సీతారాం పేట్ లో 2,500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల ప్యాక్స్ గొడౌన్ ను మంత్రి తలసాని, ఎమ్మెల్యే మంచిరెడ్డి ప్రారంభించారు. హరితహారంలో భాగంగా ఇబ్రహీంపట్నంలోని జేబీ వెంచర్ లో మొక్కలను నాటారు. సాగర్ రోడ్డు నుండి ఉప్పరిగూడ గ్రామానికి రోడ్డును ప్రారంభించారు. ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో చేపలు, రొయ్య పిల్లలను పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన సభలో ప్రసంగించి, మత్స్యకారులకు గుర్తిపు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మత్స్య కారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలంగాణ ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేనివిధంగా ఉచితంగా చేపపిల్లలను పంపిని చేస్తునట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది 26,357 నీటి వనరుల్లో రూ. 84.13 కోట్లతో 85.60 కోట్ల చేప పిల్లలను 300 నీటి వనరుల్లో రూ. 25.99 కోట్లతో 10 కోట్ల రొయ్య పిల్లలను విడుదల చేస్తోంది అన్నారు. ఈ యొక్క కార్యక్రమం లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచి రెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకట రమణ రెడ్డి, ఎంపీపీ కృపేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, డిసిసిబి వైస్ చైర్మన్





సత్తయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి చందు, వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, సర్పంచ్ బూడిద రాంరెడ్డి, మత్స శాఖ అధికారులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, తధితరులు పాల్గొన్నారు.

# యాచారం మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం హరితహారం కార్యక్రమం





**- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ కొప్పుసుకన్య బాషా**

యాచారం, ఆగస్టు 26(తీన్మార్ న్యూస్): యాచారం మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ ముదిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ సుప్రిత వైద్య బృందం గురునానక్ హొమియోపతి మెడికల్ హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరాని నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అధితులుగా ఎంపీపీ కొప్పుసుకన్య బాషా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎంపీపీ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాల్లో వున్న వారు ఆరోగ్య సమస్యల కు చూపించుకోవడానికి ప్రతి శనివారం గ్రామపచాయితీ వద్ద చూడడం జరుగుతుంది అన్నారు. కాబట్టి అందుబాటులో వున్న వారు వచ్చి చూపించుకోవాలని చెప్పారు. తదనంతరం గ్రామంలో హరితహార కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎంపీవో ఉమరాణి, కార్యదర్శి తిరుపతయ్య, వార్డ్ మెంబెర్స్ కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, గ్రామ ప్రజలు, తధితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయం ముందు ఆశ వర్కర్ల ధర్నా

**- ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేత**
**- పాల్గొన్న సీఐటీయూ మండల కార్యదర్శి ఎస్. చందు నాయక్**

యాచారం, ఆగస్టు 26(తీన్మార్ న్యూస్): తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు యాచారం మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు ఆశ వర్కర్లు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వో కి మెమోరాండం అందజేసారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చందు నాయక్ మాట్లాడుతూ ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.18000/- పెంచి ఫిక్స్ వేతనం నిర్వహించాలని, టిబి స్కూటమ్ డబ్బాలను ఆశాలతోమోపిచకూడదని, టిబి లెప్రసీ కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, తగ్గించాలని విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. 2021 జులై నుంచి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి ఏరియార్స్ వెంటనే చెల్లించాలని, కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు 1000 చొప్పున 16 నెలల బకాయిలు వెంటనే విడుదల చేయాలని, 32 రకాల రిజిస్టర్ ప్రభుత్వం ప్రింట్ చేసి సప్లై చేయాలని, ప్రసూతి సెలవుల పైన సర్కులర్ వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వీరి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో ఆశ వర్కర్లు శోభారాణి, పద్మ, లలిత, స్వాతి, నాగమణి, లక్ష్మమ్మ, గరిష,





జంగమ్మ, మమత, ముక్తాబాయి, బాలమ్మ, సువర్ణ, నరసమ్మ, సుశీల, పద్మ, బుజ్జి, సువర్ణ, యాదమ్మ, గౌస్య, అలివేలు, రమాదేవి, మంజుల, సరూప, లలిత, గోవిందమ్మ, బేగం ప్రమీల, వైదేవి, బాలమని, శోభారాణి, గిరిజ, సువర్ణ, రాణి, యాదమ్మ, సైదమ్మ, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్ కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక అధిష్టానం నిర్ణయమే

**- చిరుమర్తిని రెండు సార్లు గెలిపిస్తే పార్టీ నీ నట్టింటా ముంచారు**
**- వేముల వీరేశం కి శాకిచ్చిన బిఆర్ఎస్ - కోమటిరెడ్డి**
**- కాంగ్రెస్ లోకి వేముల రావాలని చూస్తున్నారు**

నకిరేకల్ ప్రతినిధి, ఆగస్టు 26(తీన్మార్ న్యూస్): నకిరేకల్ కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక అధిష్ఠానం నిర్ణయమే అని కాంగ్రెస్ కీలక నేత, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం నకిరేకల్ కాంగ్రెస్ నేతలతో వెంకట్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. నకిరేకల్ అభ్యర్థిని పార్టీ అధిష్టానమే ఖరారు చేస్తుందని అన్నారు. స్థానిక నేత, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పార్టీ మారాలని చూస్తున్నారని, టికెట్ ఎవరికి ఇవ్వాలనేదానిపై ఆలోచిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నుంచి చిరుమర్తి లింగయ్యను రెండు సార్లు ఎమ్మెల్యే గా గెలిపిస్తే పార్టీని నట్టింటా ముంచి వెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నకిరేకల్ టికెట్ ఆశించిన వేముల వీరేశం కి బిఆర్ఎస్ పార్టీ భారీ షాకిచ్చిందన్నారు.



ఖరారు చేసింది. వేముల వీరేశం రాజకీయ భవిష్యత్తు గందరగోళంలో పడిందని, ఈ క్రమంలో వేముల వీరేశం కాంగ్రెస్ నుంచి బరిలోకి దిగాలని చూస్తున్నట్లు వార్తలు విస్తృతం అయ్యాయి. ఈ క్రమంలో నియోజకవర్గ నేతలతో ఎంపీ కోమటిరెడ్డి సమావేశం అయ్యి అభిప్రాయాలు తీసుకున్నారు.

# బొడ్రాయి ప్రతిష్టాపనకు హాజరైన వరకటం జగన్నాథ్ రెడ్డి

మక్తల్,ఆగస్టు 26(తీన్మార్ న్యూస్): మక్తల్ మున్సి పాలిటీ కేంద్రంలో అంగరంగ వైభవంగా జరిగిన బొడ్రాయి పూజ కార్యక్రమంలో మక్తల్ బిఆర్ఎస్ నేత వీజేఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం బొడ్రాయికమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో భక్త జనులకు భోజనం వడ్డించారు. అనంతరం కమిటీ వారు సన్మానించారు.



# ఖమ్మంలో ఐటిడిఎ ఏర్పాటు చేయాలి

**- గిరిజన బంధు ను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి**
**- బిజెపితో గిరిజనుల హక్కులకు ప్రమాదం పొంచి ఉన్నది**
**- సెప్టెంబర్ లో గిరిజన జాతీయ మహాసభలు**
**- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం**

కూసుమంచి, ఆగస్టు 26(తీన్మార్ న్యూస్): ఖమ్మం జిల్లా గిరిజనుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఐటీడీఏ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఖమ్మంలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. సంఘం సీనియర్ నాయకులు హలావత్ బాసు నాయక్ అధ్యక్షతన కూసుమంచి లో జరిగిన సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో, ఆయన మాట్లాడుతూ దేశంలో గిరిజన తెగలకు బిజెపి ప్రమాదం పొంచి ఉన్నదని గిరిజన తెగలు ఐక్యంగా ముందుకు సాగి హక్కులు నిలబెట్టుకోవాలని కోరారు.

సెప్టెంబర్ రెండో వారంలో తమిళనాడులో జరుగు గిరిజన జాతీయ మహాసభలలో అన్ని తెగలను కలుపుకొని దేశవ్యాప్త గిరిజన సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు, గిరిజన బంధు ఇస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చి ఇప్పటికి అమలు చేయకపోవడం సరైనది కాదని, వెంటనే గిరిజన బంధు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో గిరిజన సమస్యలపై త్వరలో



గిరిజన డిక్లరేషన్ విడుదల చేస్తామని గిరిజనులు మోసగించే పార్టీలను వచ్చే ఎన్నికల్లో ఓడించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. కూసుమంచి మండల కేంద్రంలో జూనియర్ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేసి సెల్ఫ్ మేనేజ్మెంట్ హాస్టల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో,

గిరిజన సంఘం పాలేరు నియోజకవర్గం కన్వీనర్ మూడ్ గన్యా నాయక్, నేలకొండపల్లి మండల కార్యదర్శి గుగులోత్ వీరు నాయక్, మండల నాయకులు హలవత్ చాంప్లా నాయక్, మంగత్యి నాయక్, శ్రీనివాసరావు, రాందాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పల్లె పచ్చదనంతో మెరుస్తుంది





మక్తల్, ఆగస్టు 26(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా శనివారం మక్తల్ మండలంలోని మంతన్ గౌడ్ గ్రామంలో గల దత్తాత్రేయ స్వామి దేవాలయ అవరణలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ కే వనజ ఆంజనేయులు గౌడ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పల్లె పచ్చదనంతో మెరుస్తుంది అన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా పెంచని విధంగా అతి తక్కువ కాలంలోనే మన తెలంగాణ రాష్ట్రంలో అటవీ విస్తీర్ణ శాతం పెంచడం జరిగిందన్నారు. ప్రతి పల్లె పచ్చదనంతో వెళ్లి విరుస్తుందని, అందుకుగాను ప్రతి గ్రామంలో మన రాష్ట్ర ప్రభుత్వం ఒక నర్సరీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఒక్క రోజే ఒక కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా నారాయణ పేట జిల్లాను హరిత హారంలో భాగంగ ఆకుపచ్చని జిల్లాగా మార్చుకుంటామని అన్నారు. ఈ విడత హరితహారం కార్యక్రమంలో ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# పంతం ఐలయ్య కుటుంబాన్ని పరామర్శించిన బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి

యాచారం,ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): యాచారం మండలం, నందివనపర్తి గ్రామం లో అనారోగ్యం కారణంగా మృతి చెందిన పంతం ఐలయ్య కుటుంబాన్ని బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి పరమర్శించారు. కూతురి పెళ్లి రోజే తీవ్ర అస్వస్థతకు గురై శుక్రవారం రోజు రాత్రి కన్నుమూసారు. విషయం తెలుసుకున్న బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తాను అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ చైర్మన్ కొంగల్ల జోగిరెడ్డి, బండి అలెగ్జాండర్, నూకం మహేందర్, బిఆర్ఎస్ అధ్యక్షులు పంది సుధాకర్, బిఆర్ఎస్ యూత్ నాయకులు పెరుమాండ్ల రమేష్, మూలి విష్ణు, మూలి పవన్, పంది భరత్, తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ నిర్మాణానికి 2లక్షల విరాళం

**- వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తూడి మేఘారెడ్డి**

పెబ్బేరు, ఆగస్టు 26(తీన్మార్ న్యూస్): ఉమ్మడి పెబ్బేరు మండల పరిధిలోని శ్రీ రంగాపురం మండలం నాగరాల గ్రామంలో నిర్మిస్తున్న రామాలయం, శివాలయం, ఆంజనేయ స్వామి ఆలయం నిర్మాణానికి వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తూడి మేఘారెడ్డి 2 లక్షల రూపాయలను గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరిన కొరికలు తీర్చే దేవుడిగా పేరు ప్రాఖ్యాతలు పొందిన ఆంజనేయ స్వామి, శివాలయం, రామాలయం ఆలయ నిర్మాణానికి తనవంతుగా సహాయాన్ని అందించడం సంతోషంగా ఉందని ఆలయ అభివృద్ధి కోసం రాబోయే రోజుల్లో మరింతగా కృషి



చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీహరి రాజు, మాజీ సర్పంచ్ వెంకటేష్, నరేందర్ రెడ్డి, ఆంజనేయులు, రవిందర్ రెడ్డి, ఆనంద్, విష్ణు, నరేష్ శెట్టి, నరసింహ్మా, దొడ్డి కిష్టయ్య, గోపాల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# పంటల సాగు విస్తీర్ణం పై అవగాహన సదస్సు

**- పాల్గొన్న రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు**



ఆలేరు,ఆగస్టు 26(తీన్మార్ న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో గ్రామీణ భాగస్వామ్య విశ్లేషాత్మక తులనం కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ వ్యవసాయ కళశాల విద్యార్థులు చివరి సంవత్సరం మొదటి కోర్స్ లో భాగంగా ఏరువాక కేంద్రం - యాదాద్రి భువనగిరి వారి ఆధ్వర్యములో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామం యొక్క సామాజిక పటము మరియు వనరుల పటము మరియు పంటల వివరాలు వేసి వాటి గురించి వివరించారు. అలాగే నేలలు, దానిలో రకాలు,

పంటల సాగు విస్తీర్ణం మరియు సమస్యల పై చిత్రాలు వేసి వాటి ఆధారంగా వివరించారు. అలాగే సీజనల్ క్యాలెండర్ మరియు గ్రామంలో ని సఘటనలను సంత్సరలవారిగా చార్ట్ రూపంలో వేసి వివరించారు. అలాగే పంటల సాగులో ఉన్న సమస్యలు వాటికి గల కారణాల గురించి గ్రామ ప్రజల కు వృక్ష రూపంలో పటం వేసి వివరించారు. అదే విధంగా వ్యవసాయంలో ఆర్థిక స్థిరత్వం ఎలా సాధించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ఆరే మల్లేశం, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త మధుశేఖర్, ఆలేరు మండల వ్యవసయాధికారి పద్మజ, కళాశాలా విద్యార్థులు తేజ శ్రీ, రాధమ్మ, దీపిక, ధృతి శ్రీ, స్టెఫీ, రైతులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

